క్లుప్తంగా

బీజేపీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు



జనగామ: జనగామ నియోజక వర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్ హైదరాబాద్ ప్రధాన పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దోపిడీకి గురైన జనగామ ప్రాంతాన్ని రక్షించడంతో పాటు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నియోజకవర్గ రూపు రేఖలు మార్చేందుకు తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. యువశక్తి సత్తా చాటుకునే విధంగా నియోజక వర్గ పర్యటన చేస్తామన్నారు.

ఘన్‌పూర్ అసెంబ్లీ స్థానం కోసం మాదాసు, బొజ్జపల్లి..



దరఖాస్తు చేస్తున్న వెంకటేష్



దరఖాస్తు అందజేస్తున్న సుభాష్

స్టేషన్‌ఘన్‌పూర్: భారతీయ జనతా పార్టీ నుంచి స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేసేందుకు హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసు వెంకటేష్, పార్టీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ బుధవారం వేర్వేరుగా దరఖాస్తు చేసుకున్నారు. మాదాసు వెంకటేష్ వెంట పార్టీ జనగామ జిల్లా ఇన్‌చార్జ్ పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, నియోజవకర్గంలోని వివిధ మండల పార్టీల అధ్యక్షులు ఉండగా, సుభాష్ వెంట బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ గోరంట్ల బలరాములు, ఇనుగాల యుగేందర్ రెడ్డి, జితేందర్‌రెడ్డి, రడపాక ప్రదీప్, ఉపేందర్ యాదవ్ తదితరులున్నారు.

కమిటీ ఎన్నిక



పాలకుర్తి టౌన్: మండలంలోని ఎల్లరాయని తొర్రూరులో కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి సమక్షంలో కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా చిలువేరు బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా పసులాది ఐలయ్య, ఉపాధ్యక్షులుగా పులి భాస్కర్, కడుదూరి ప్రభాకర్, బాత్రోజు రమేష్, కోశాధికారిగా సంగి రవి, కార్యదర్శిగా కత్తుల రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్, జిల్లా కార్యదర్శి అనుముల మల్లారెడ్డి, గోనె మహేందర్ రెడ్డి, గాదెపాక భాస్కర్, ముస్కు సుధాకర్ పాల్గొన్నారు

యూనిఫాంల పంపిణీ



దేవరుప్పుల: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.14 వేల వ్యయంతో శంకరా చార్య సేవా సమితి నిర్వాహకులు బెహ్రా రవికాంత్ దాతృత్వంతో యూనిఫాంలు పంపిణీ చేశారు. హెచ్ఎం అంబటి అంజయ్య, టీచర్లు పాల్గొన్నారు.

నియామకం



ఎడ్ల రాజు

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల రాజును మాల పరిరక్షణ వేదిక సొసైటీ జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు ఆ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొమ్మల మైసయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జిల్లాలో మాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఆర్థికసాయం



బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పంపించిన ఆర్థికసాయాన్ని అందజేసినట్లు జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మల్లవరం అరవింద్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బండనాగారంలో బరాబరి శోభ కుటుంబ సభ్యులకు రూ.20 వేలు, భోనకొల్లూర్‌లో దంతమైన భూమయ్య కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. అలాగే బండనాగారంలో మాజీ సర్పంచ్ చల్ల సుధాకర్ రెడ్డి తల్లి కమలమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపామని చెప్పారు. సర్పంచ్‌లు అయిలుమల్లయ్య, కవిత పాల్గొన్నారు.

జనగామ: సెయింట్ పాల్స్ స్కూల్‌లో..



జనగామ: ఎస్‌పీఆర్ కిడ్స్‌లో..



జనగామ: సెయింట్ మెరీస్ స్కూల్‌లో..



కొడకండ్ల: శ్రీకృష్ణగోపిక వేషధారణలో చిన్నారులు



పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు

జిల్లా కేంద్రంతోపాటు పలు మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను బుధవారం కనులపండువగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఉట్లు కొట్టించడంతో ఎంతో ఆనందించారు. పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



స్టేషన్‌ఘన్‌పూర్: శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



జనగామ: శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఏకశిల పబ్లిక్ స్కూల్ చిన్నారులు



జఫర్‌గఢ్: ఉప్పుగల్లు పాఠశాలలో ఉట్టి కొడుతున్న విద్యార్థి



లింగాలఘణపురం: పీవీఆర్ పాఠశాలలో..



దేవరుప్పుల: విద్యానికేతన్‌లో చిన్నారులు..

పాడి రైతులకు రుణాలు అందజేస్తాం..

తరిగొప్పుల: పాడి రైతులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు బ్యాంకు రుణాలను ఇస్తామని ఏపీజీవీబీ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని అబ్దుల్ నాగారంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్యాంకుల వద్ద రుణాలను పాడి గేదెలు, ఆవులను కొనడానికి తీసుకొని సకాలంలో వాయిదాలను చెల్లించాలని అన్నారు. రుణాలను పొందడానికి మధ్య దళారులను ఆశ్రయించకూడదని, నేరుగా బ్యాంకు అధికారులనే సంప్రదించాలన్నారు. అలాగే రైతులకు వ్యవసాయ పనిముట్లకు కూడా రుణాలను ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీఏ ఖాత బాలయ్య, రైతులు మూల రమేష్, భోగ శ్రీనివాస్, కుమ్మరికుంట వీరస్వామి, తాళ్లపల్లి అరుణ్, నరాల మహేష్, ఏదునూరి స్వప్న పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

బచ్చన్నపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు ఈజీఎస్ కూలీల చేత నాటించి సంరక్షించాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వన నర్సరీల్లో అవసరమైన అన్ని రకాల మొక్కలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. నాటిన మొక్కల చుట్టూ ముళ్ల కంచెలను తప్పకుండా ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయన వెంట ఈజీఎస్ టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

'పల్లా'కే టికెట్ ఇవ్వాలి

జనగామ పీఏసీఎస్‌లో ఏకగ్రీవ తీర్మానం



పల్లాకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం తెలుపుతున్న జనగామ పీఏసీఎస్ మెంబర్లు

జనగామ: ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత సన్నిహితుడు, రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డికి బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరుతూ జనగామ పీఏసీఎస్‌లో ఏకగ్రీవ తీర్మానం చేశారు. బుధవారం సంఘం కార్యాలయంలో చైర్మన్ నిమ్మత్తి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ సమగ్ర అభివృద్ధి చెందాలంటే బలమైన నాయకుడు అవసరమని పేర్కొన్నారు. కేసీఆర్‌కు అత్యంత సన్నిహితులు వస్తేనే ఇది సాధ్యమవుతుందని, అందుకే డైరెక్టర్లు మద్దతు తెలిపారని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గండి ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్లు భంగి నాగభూషణం, సంకటి సుశీల, జంజాల లక్ష్మయ్య, మడిపల్లి సుధాకర్ గౌడ్, పాన్నాల శ్రీమతి, దూసరి రామచంద్రం, ధర్మ దేవేందర్‌రెడ్డి, బుస్స ప్రవీణ్ కుమార్‌రెడ్డి, పంతుల రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయంలో మొక్కులు

పల్లా రాజేశ్వర్‌రెడ్డికి జనగామ టికెట్ వచ్చేలా దీవించాలని కోరుతూ పెంబర్తి గ్రామంలోని దుర్గామాత ఆలయంలో బుధవారం మొక్కులు చెల్లించుకున్నారు. పీఏసీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి 516 కొబ్బరి కాయలు కొట్టి, ప్రత్యేక పూజలు చేశారు.

ఎమ్మెల్సీ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న అంజనేయులు తదితరులు

బచ్చన్నపేట: ఎంపీటీసీల ఎమ్మెల్సీ పోచంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటానికి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు బుధవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గొల్లపల్లి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ శ్రీనివాస్‌రెడ్డి గ్రామంలోని సమస్యలు తీర్చడానికి దత్తత తీసుకున్నారని అన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్సీ స్వయంగా ప్రకటించడంతో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, గ్రామ సర్పంచ్ తాతిరెడ్డి భవానిశ శిధర్‌రెడ్డిలు ఎమ్మెల్సీ పోచంపెల్లి శ్రీనివాస్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

డబుల్ ఇంజన్ సర్కారు పక్కా..

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి



మాట్లాడుతున్న దశమంతరెడ్డి

నర్మెట: కేంద్రం, రాష్ట్రంలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ పక్కా అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో బుధవారం మండల అధ్యక్షుడు ధరావత్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేస్తూ బూత్‌లెవల్‌లో పార్టీని బలోపేతం చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ, అనుబంధ సంఘాల నాయకులు సొక్కం అనిల్‌కుమార్, తోకల శేఖర్, సానబోయిన మహిపాల్, పోలు రాజు, శ్రీనివాస్, రంజిత్, అశోక్, హరీష్, కరుణాకర్‌రెడ్డి, సంపత్, గోపాల చారి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు బాధ్యతగా చేపట్టాలి

● ఆర్‌డీఓ వాసం రామ్మూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డీఓ

స్టేషన్‌ఘన్‌పూర్: నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ బాధ్యతగా చేపట్టాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఈఆర్‌ఓ, ఆర్‌డీఓ వాసం రామ్మూర్తి అన్నారు. నియోజకవర్గ పరిధి పలు మండలాలకు చెందిన తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సూపర్‌వైజర్ ఆఫీసర్లతో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. గతనెల 26, 27, ఈనెల 2, 3 తేదీల్లో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల్లో కేటగిరీల వారీగా విచారణ చేపట్టి ఆన్‌లైన్ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నూతన ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పులు, చేర్పుల విషయంలో బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్ ఆఫీసర్లు ప్రత్యేకంగా దృష్టి సారించాలని చెప్పారు. ఘన్‌పూర్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్‌ఐ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయంలోనే కులవృత్తులకు పూర్వవైభవం



చెరువులో చేపపిల్లలు వదులుతున్న సావిత్రి

దేవరుప్పుల: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే కులవృత్తులకు పూర్వవైభవం వచ్చిందని ఎంపీపీ బస్వ సావిత్రిమల్లేషం అన్నారు. బుధవారం మండలంలోని సీతారాంపురంలోని కోనాయి చెరువులో 40 వేల చేప పిల్లలను వదిలారు. మంత్రి దయాకర్ రావు సారథ్యంలో చెరువుల అభివృద్ధితో వ్యవసాయ రైతులు, ముదిరాజ్‌లకు జీవనోపాధి మెరుగుపడిందన్నారు. అంజయ్య, అంబటి మల్లయ్య గణేష్ . భయ్యాలు, పుల్లయ్య,యాకన్న ఉన్నారు.

నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి



రఘునాథపల్లి: నినాదాలు చేస్తున్న నాయకులు



పాలకుర్తి: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



జఫర్‌గఢ్: ధర్నా చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

రఘునాథపల్లి: పేదలకు భారంగా మారిన నిత్యావసర సరుకుల ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కంచనపల్లి, మల్లంపల్లి, గబ్బెటలో పెరిగిన ధరలపై పార్టీ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీపీఎం మండల కమిటీ సభ్యులు ఇంజ వెంకటస్వామి, పోషపోయిన అంజయ్య, ముక్కెర సిద్దులు, నాగరాజు, దానియేలు, దావీద్, స్వప్నకర్ పాల్గొన్నారు.

పాలకుర్తి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు నిర్వహిస్తున్నామని సీపీఎం జిల్లా నాయకుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్యలు అన్నారు. మంచుప్పుల, గూడూరుల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిపిఎం జెండాను కాకర్ల బాబు ఆవిష్కరించారు. నాయకులు రాజు, సంపత్, శ్రీను, మల్లేష్, బయ్యన్న, లక్ష్మి, ప్రవీణ్. బాలయ్య పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. తొలుత గాంధీ సెంటర్‌ను నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. నాయకులు కాట సుధాకర్, గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్, నల్లతీగల శ్రీను, బల్లె కృష్ణ, యాదన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్మెట: సేవాలాల్ సేన 9వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని సేన మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రమేష్ పిలుపునిచ్చారు. మండలంలోని బొమ్మకూర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 9న జనగామ ఎస్ఎంఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సభకు మేధావులు విచ్చేస్తున్నందున అధిక సంఖ్యలో గిరిజనులు హాజరై హక్కులకోసం ఉద్యమించాలని అన్నారు. ఉపాధ్యక్షుడు సుమన్, అధికార ప్రతినిధి బానోత్ రమేస్, నాయకులు శ్రీను, భీంసింగ్, సురేష్ , కృష్ణయ్య, రాజు, నవీన్, రమేష్, సురేష్, గణేష్, సిద్దులు, దేవేందర్, శేఖర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తా..



చిల్పూరు: కడియం శ్రీహరితో గ్రంథాలయ సంస్థ చైర్మన్, నాయకులు

చిల్పూరు: మల్కాపూర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు బుధవారం హనుమకొండలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. సర్పంచ్ కొంగరి రవి, ఉప సర్పంచ్ వంశి, నాయకులు వెన్నం మాధవరెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజభూపతి తదితరులు ఉన్నారు. చిన్నపెండ్యాల గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి సమ్మయ్య, సంపత్, క్రాంతికుమార్ ఆధ్వర్యంలో కడియంను కలిసి పూర్తి మద్దతు తెలిపారు. కడియం యువసేన మండల అధ్యక్షుడు విజయ్ తదితరులు ఉన్నారు.

కడియంను కలిసిన నాయకులు

లింగాలఘణపురం/రఘునాథపల్లి/స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు చిట్ల ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయా సామాజిక వర్గాలకు చెందిన నాయకులు ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే రఘునాథపల్లి మండలంలోని మండలగూడెం, ఇబ్రహీంపూర్ గ్రామాల ప్రజా ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీహరిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పలు సమస్యలను విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించడంతో కృతజ్ఞతలు తెలిపారు. కాగా, స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ఛాగల్లు సర్పంచ్ పోగుల సారంగపాణి, బీఆర్‌ఎస్ నాయకులు చింతకుంట్ల నరేందర్ ఆధ్వర్యంలో స్వాగత్ యూత్ అసోసియేషన్, కడియం యువసేన, సోషల్ మీడియా నాయకులు శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఆలయానికి విరాళం



విరాళం అందజేస్తున్న వంశీధర్‌రెడ్డి

లింగాలఘణపురం: మండలంలోని బండ్లగూడెం దుర్గమ్మ దేవాలయ పండుగకు జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి బుధవారం రూ.25వేల విరాళం అందజేశారు. గ్రామంలో దుర్గమ్మ పండుగ నిర్వహణకు సర్పంచ్ కాటం విజయకుమార్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి జెడ్పీటీసీని విరాళం కోరగా అందజేశారు. గ్రామస్తులు నర్సయ్య, మహిపాల్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, అంజనేయులు, నర్సింహ్ములు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

'నియంతృత్వ పాలనకు చరమగీతం తప్పదు'



కాంగ్రెస్‌లో చేరినవారితో ఝాన్సీరెడ్డి

దేవరుప్పుల : తెలంగాణ సాధన పేరిట అధికారంలోకి వచ్చి నియంతృత్వ పాలన సాగిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడక తప్పదని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. బుధవారం తొర్రూరు పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి ఆధ్వర్యాన ధర్మగడ్డతండాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరోసారి కేసీఆర్‌కు పట్టంకడితే నాటి నిజాం పాలనను చవిచూడాల్సి వస్తుందన్నారు. చైతన్యం కలిగిన పాలకుర్తి ప్రజలు తెలంగాణ ఇచ్చిన ప్రజాస్వామిక కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భూక్య యాదగిరి, బూడిద సురేందర్ గౌడ్, పంగ రాములు, భానోతు తూక్య, మాలోతు యాదగిరి, బిక్కు నాయక్, యాకు,భానోతు చిరంజీవి, రాము రాజు, సంతోష్, నరేష్, రాజేష్,నరేష్, రాజేష్, బిక్షపతి, సురేందర్, బాలు, లోకేష్, యాకన్న, మంగ్యా, మూఢ శంకర్ ఉన్నారు.

రైల్వేస్టేషన్‌లో కుక్కల సంచారం



రైల్వేస్టేషన్‌లో సంచరిస్తున్న కుక్కలు

జనగామ: జనగామ రైల్వేస్టేషన్‌లో కుక్కలు ప్రయాణికుల పాలిట శాపంగా మారాయి. ఓ వైపు కోతులు స్వైర విహారం చేస్తుంటే.. మరో వైపు కుక్కల సంచారం భయాందోళనకు గురి చేస్తున్నాయి. రైల్వేస్టేషన్ ప్రధాన ప్రాంగణంతో పాటు టికెట్ బుకింగ్ కౌంటర్, మొదటి ప్లాట్ ఫాంపై పదుల సంఖ్యలో కుక్కలు యథేచ్ఛగా తిరుగుతున్నాయి. దీంతో రైళ్ల కోసం ఎదురుచూసే ప్రయాణికులతో పాటు సికింద్రాబాద్, కాజీపేట ప్రాంతాల నుంచి వచ్చే వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుంది. రైల్వే ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.